సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

అందరినీ భాగస్వామ్యం చేయాలి

■ గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ■ అధికారులకు దిశానిర్దేశం

వరంగల్, ఆగస్టు 2 : 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో శుక్రవారం అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్పొరేటర్ల సహకారంతో నగరంలోని 66 డివిజన్లలో ఈ నెల 5 నుంచి 9 వరకు 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమం నిర్వహించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సీఎం హెచ్‌వో రాజేశ్, సిటీ ప్లానర్ శైలజ, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేశ్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ట్యాక్సేషన్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్థల పరిశీలనకు బదిలీ అధికారులు..

వారం క్రితం బల్దియా నుంచి ఇతర మున్సిపాలిటీలకు బదిలీ అయిన టీపీవోలు బషీర్, సుష్మ కమిషనర్‌తో కలిసి స్థల పరిశీలనలో పాల్గొని కొలతలు వేశారు. రిలీవ్ అయిన అధికారులు తిరిగి అధికారికంగా స్థల పరిశీలనలో పాల్గొనడం ఏంటని ఆరోపణలు వస్తున్నాయి.

డీసీతండా వద్ద రోడ్డుపై బైఠాయించిన గిరిజనులు

రోడ్డు వేయాలని గిరిజనుల రాస్తారోకో

వర్ధన్నపేట, ఆగస్టు 2: మండలంలోని గుబ్బెటితండా నుంచి దుబ్బతండా వరకు బీటీ రోడ్డు నిర్మించాలని దుబ్బతండా గిరిజనులు శుక్రవారం వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. హైవే నుంచి కేవలం ఫార్మేషన్ రోడ్డు వేసి వదిలేయడం వల్ల ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గిరిజనులు వాపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు గిరిజనులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు.

టిప్పర్ ద్వారా మొరాన్ని తరలిస్తున్న అక్రమార్కులు

కట్ట మొరం అక్రమ తరలింపు

వర్ధన్నపేట, ఆగస్టు 2: ఎస్సారెస్పీ ప్రధాన కాల్వ మొరాన్ని కొంతమంది అక్రమంగా తరలిస్తున్నారు. వర్షాకాలంలో కాల్వకు ఎక్కడైనా ప్రమాదం జరిగితే వెంటనే దాన్ని పూడ్చేందుకు అధికారులు పలుచోట్ల మొరం బ్యాంకులను ఏర్పాటు చేశారు. దీనికి తోడుగా కాల్వ నిర్మాణం కోసం అధికారులు నాణ్యమైన మొరాన్ని వాడారు. కానీ, అక్రమార్కులు ఈ మొరంపై కన్నేసి ప్రైవేటు కట్టడాలకు తరలిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మొరం తరలింపును ఆపాలని ప్రజలు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SSC LONG MEMO MISSING

★నేను, బాధిన వెలాంగని, తండ్రి: శ్రీనివాస్, DOB: 24-04-2003, పాఠశాల పేరు: ఫాతిమా బాలికోన్నత పాఠశాల. గత సంవత్సరం వరదల కారణంగా నేను నా Original SSC Long MEMO పోగొట్టుకోవడం జరిగింది. ఎవరికైనా దొరికితే క్రింది నంబరుకు తెలియజేయగలరు. సెల్: 8121352421, 8328388552.
NTW-000

WANTED
jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

భూమి కేటాయించాలి

చెన్నారావుపేట, ఆగస్టు 2: ఉప్పరపల్లి శివారులోని ఎస్సీలకు శ్మశానవాటిక కోసం భూమిని కేటాయించాలని కుల సంఘం అధ్యక్షుడు చిలక స్వామి డిమాండ్ చేశారు. గ్రామంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామ శివారులోని సర్వే నంబర్ 115, 116, 117 లోని రెండెకరాల్లో కొంత రోడ్డు విస్తరణలో పోగా, మిగతా భూమిని గ్రామానికి చెందిన బోయిన నాగరాజు ఆక్రమించుకున్నాడని ఆరోపించారు. అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. ఆయన వెంట గ్రామస్తులు బాబు, కొమ్మా లు, యాకయ్య, వీరేశం, రవీందర్ ఉన్నారు.

'గుడిసె వాసులకు పట్టాలివ్వాలి'

చెన్నారావుపేట, ఆగస్టు 2: పనికర శివారులో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలిచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుడిసెలు వేసుకొని ఏడాదిగా నివసిస్తున్న వారికి ప్రభుత్వం చొరవ తీసుకొని పట్టాలు ఇప్పించాలని కోరారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి చెన్నకేశవులు, యాకూబ్, వెంకటలక్ష్మి, యాకయ్య, సరిత, రఫియా పాల్గొన్నారు.

నీటి విడుదల

నర్సంపేట రూరల్, ఆగస్టు 2: మాదన్నపేట పెద్ద చెరువు నీటిని శుక్రవారం ఐబీ ఏఈ నితిన్, మాజీ సర్పంచ్‌లు గంగాడి తిరుపతి రెడ్డి, మొలుగూరి చంద్రమౌళి విడుదల చేశారు. చెరువు నీటిమట్టం ప్రస్తుతం 16 ఫీట్లు ఉందని, రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని వారు కోరారు.

ఒకరికి గాయాలు

చెన్నారావుపేట, ఆగస్టు 2: కోనాపురంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. ఉప్పరపల్లికి చెందిన రెడ్డబోయిన విజయ్ తన బైక్‌పై నర్సంపేటకు వెళ్తుండగా కోనాపురంలో మలుపు వద్ద అదుపుతప్పి పడిపోయాడు. గాయపడిన విజయ్‌ని స్థానికులు అంబులెన్స్‌లో నర్సంపేటకు తరలించారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'ను జయప్రదం చేయాలి

- పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి
- ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి
- సమీక్షలో కలెక్టర్ సత్య శారదాదేవి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారదాదేవి

ఖిలా వరంగల్, ఆగస్టు 2: జిల్లాలో ఈ నెల 5వ తేదీ నుంచి ఐదు రోజులపాటు నిర్వహించనున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు. కలెక్టరేట్‌లో డీఎఫ్‌వో అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి శుక్రవారం ఆమె సమీక్షించారు. ఐదు రోజుల పాటు నిర్వహించనున్న పనులపై దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో జడ్పీ సీఈవో, డీఆర్డీవో, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, యూత్, వార్డు కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి, అందరినీ భాగస్వామ్యం చేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టళ్లు, పీహెచ్ సీలు, బస్టాండ్లలో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలి

జిల్లాలో ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీరు నిలిచే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేసి దోమల వృద్ధిని అరికట్టాలన్నారు. తాగునీటి ట్యాంకుల శుభ్రత, మంచినీటి సరఫరా, నిర్ణీత మోతాదులో క్లోరినేషన్ చేసేలా చూడాలన్నారు. 300 చదరపు గజాల ప్లాట్ ఉన్న భవనాలు వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహణ, దోమల నివారణకు ఆయిల్‌బాల్స్‌ను తయారు చేయించి మురుగు గుంతల్లో వదిలే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంపై విద్యార్థులకు వ్యాసరచన, పద్య గేయాల పోటీలు నిర్వహించి బహుమతులు అందించి ప్రోత్సహించాలని సూచించారు. వనమహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కపై కార్డు ఏర్పాటు చేసి నాటిన వారి పేరు వచ్చేలా సెల్ఫీ తీసి అప్‌లోడ్ చేయాలన్నారు. సమీక్షలో డీఆర్డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి పాల్గొన్నారు.

సభకు తరలిన ఉపాధ్యాయులు

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి సభలో పాల్గొనేందుకు జిల్లా నుంచి ఉపాధ్యాయులు తరలివెళ్లగా బస్సులను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లాలోని 13 మండలాల్లో విద్య, మైనార్టీ, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఉద్యోగోన్నతి పొందిన 634 మంది ఉపాధ్యాయులను సభకు తరలించి, తిరిగి సురక్షితంగా వచ్చేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు.

కలెక్టర్‌ను కలిసిన అధికారులు

హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న అధికారులు కలెక్టర్‌ను కలిశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు, గ్రామాల అభివృద్ధికి ఏవిధంగా దోహదపడుతాయనే విషయాలను సత్య శారద వారికి వివరించారు.

కార్యక్రమంలో పాల్గొనాలి

ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వరంగల్ 37వ డివిజన్ కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ కోరారు. శుక్రవారం డివిజన్‌లోని వార్డు కమిటీలు, ఆశ కార్యకర్తలు, ఆర్పీలు, శానిటేషన్ సిబ్బందితో సమావేశమయ్యారు. నాయకులు బోగి సురేశ్, సంగరబోయిన చందర్, అర్సం రాంబాబు, బొలుగొడ్డు శ్రీనివాస్, వనపర్తి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ తీర్పుపై సంబురాలు

నల్లబెల్లి/గీసుగొండ/నర్సంపేటరూరల్/నెక్కొండ, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మామిడిపెల్లి సంపత్ అన్నారు. నల్లబెల్లిలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు. అలాగే, గీసుగొండలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. నర్సంపేట మండలం గురిజాలలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘం అధ్యక్షుడు సతీశ్, దూడెల కుమారస్వామి, సాయికుమార్, రమేశ్ తదితరులు పాలాభిషేకం చేశారు. నెక్కొండలో ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు.

అల్లుడిపై మామ దాడి

గీసుగొండ, ఆగస్టు 2: అల్లుడిపై మామ దాడి చేసిన ఘటన ఎలుకుర్తిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన రాయపురి ఎల్లయ్య తన కుమార్తె సరళను చెన్నారావుపేట మండలం అక్కల్‌చెడకు చెందిన పులిశేరు వెంకటేశ్‌కు ఇచ్చి వివాహం జరిపించాడు. ఎల్లయ్య తన కూతురికి 24 గంటల భూమిని కట్నంగా ఇచ్చాడు. కొద్ది రోజులుగా ఎల్లయ్య తాను ఇచ్చిన భూమిలో నుంచి 10 గుంటలు తిరిగి ఇవ్వాలని కూతురు, అల్లుడిని అడిగాడు. వారు ఒప్పుకోలేదు. శుక్రవారం సరళ, వెంకటేశ్ రుణం కోసం ఎలుకుర్తి సొసైటీ వద్దకు వచ్చారు. ఎల్లయ్య, అతడి కుమారుడు రాజేందర్ వారిని అడ్డుకున్నారు. ఆవేశంతో ఎల్లయ్య, రాజేందర్ కలిసి వెంకటేశ్‌పై దాడి చేశారు. దీంతో పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారని సీఐ బాబులాల్ తెలిపారు.

8న ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

పోచమ్మమైదాన్, ఆగస్టు 2: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్), ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా తెలంగాణ నుంచి అర్హత, నైపుణ్యంతోపాటు సెమీస్కిల్డ్ కార్మికులకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ సిహెచ్ ఉమారాణి తెలిపారు. గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరి, జపాన్, పోలండ్, రూమేనియా, యుకేలో ఆకర్షణీయమైన వేతనం ప్యాకేజీతో అవకాశం కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ నెల 8న ములుగురోడ్డులోని ఐటీఐ క్యాంపస్‌లో టామ్‌కామ్ ఆధ్వర్యంలో జర్మనీ, జపాన్ దేశాల్లో వంద ఉద్యోగాల భర్తీ కోసం అభ్యర్థులను ఎంపిక చేయడానికి ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తారని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు వివరాలకు www tomcom telangana gov.in సందర్శించాలని, 9100798204 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

సచివాలయం వద్ద నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచ్‌లు

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

సచివాలయం వద్ద మాజీ సర్పంచ్‌లు డిమాండ్

చెన్నారావుపేట, ఆగస్టు 2: గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సచివాలయ ముట్టడికి వెళ్లిన మండలంలోని పలువురు మాజీ సర్పంచ్‌లు నిరసన తెలిపారు. కార్యక్రమంలో బోడ బద్దూనాయక్, కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, అండ్ర బాలజోజి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పెద్ది, బీఆర్ఎస్ నాయకులు

బాధిత కుటుంబానికి పెద్ది పరామర్శ

ఖానాపురం, ఆగస్టు 2: దబీర్‌పేటకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పడిదెల స్వరూప గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకొని స్వరూప మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య, రాజు, దేవేందర్‌రావు, తిరుపతిరెడ్డి, యాదగిరిరావు, ఉపేందర్‌రెడ్డి ఉన్నారు.

వైద్య సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

వైద్యులకు సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

రాయపర్తి, ఆగస్టు 2: వర్షాకాలం వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు, సిబ్బంది విధుల్లో నిత్యం అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాల్‌రావు సూచించారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, ఉద్యోగులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం పల్లె దవాఖానల వైద్యులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 11, వర్ధన్నపేట మండలంలో పది ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నట్లు చెప్పారు. వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో మైలారం, సన్నూరు, ఇల్లంద పల్లె దవాఖానల వైద్యులు తాటి అనిత, హారిక, మచ్చ సురేశ్, హెల్త్ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, శోభ, బుర్ర రవీందర్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్‌నాయక్, స్టాఫ్ నర్సు రజిత, రత్నప్రభ, అస్గర్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

ధర్నా చేస్తున్న నాయకులు

ఖిలావరంగల్, ఆగస్టు 2: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖిలావరంగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రేషన్‌కార్డులు, కొత్త పింఛన్లు, ఇండ్లు, స్థలాలు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. అనంతరం తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి చిర్ర సూరి, మైదం పాణి పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

నెక్కొండ, ఆగస్టు 2: మండలకేంద్రంలో రూ. 1,35,675 విలువైన ఎండుగంజాయి, సెల్‌ఫోన్‌ను శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చంద్రమోహన్ తెలిపారు. రైల్వేస్టేషన్ వద్ద సాయంత్రం చెన్నారావుపేట ఎస్సై జి.అరుణ్, నెక్కొండ పోలీసులు మహారాష్ట్ర థానె జిల్లాకు చెందిన పుష్కర్ హరిదాస్ కదంను తనిఖీ చేయగా, 5.507 కిలోల ఎండు గంజాయి, మొబైల్ లభించిందన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ బి.సోములు, కానిస్టేబుళ్లు ఎండీ ఖాజామొహినొద్దీన్, బి.రమేశ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను రూపుమాపాలి

నర్సంపేట, ఆగస్టు 2: బాల్యవివాహాలను రూపుమాపాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీఐ రమణమూర్తి అన్నారు. బాల్య వివాహాల నిరోధంపై స్వయంకృషి సోషల్ వర్క్స్ ఆర్గనైజేషన్ ముద్రించిన పోస్టర్లను శుక్రవారం సీఐ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ పీసీలు, హోంగార్డులు పాల్గొన్నారు.

ఆర్థికంగా బలోపేతం కావాలి

చెన్నారావుపేట, ఆగస్టు 2: మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా ప్రాజెక్ట్ అధికారి దయాకర్ అన్నారు. మండలకేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమాఖ్య భవనంలో శుక్రవారం మహిళా శక్తి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల పశువైద్యుడు మంజీలాల్ పాడి గేదెల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో ఈసీ కిశోర్, ఏపీఎం ఈశ్వర్, అగ్రికల్చర్ ఏవో స్మిత, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

డిక్లరేషన్‌ను అమలు చేయాలి

నర్సంపేట, ఆగస్టు 2: ఎస్టీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసూనాయక్ కోరారు. నర్సంపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు జగన్, బోడ రమేశ్, వెంకన్న, రాజు, భాస్కర్, సంతోష్ పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి

ఖానాపురం, ఆగస్టు 2: ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలని రైతు కూలీ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, నర్సంపేట డివిజన్ బాధ్యులు ఈరెల్లి రాంచందర్, శివరాత్రి కుమార్, బోనగిరి సారయ్య, దేవస్వామి, రామ్మూర్తి, భిక్షం, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

ఖిలా వరంగల్, ఆగస్టు 2: క్రిస్టియన్‌కాలనీలో ఈ నెల 6న నిర్వహించనున్న గద్దర్, ఉర్దూ పత్రిక ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్, చుండూరు దళిత మృతవీరుల 33వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు కోటలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలు ఆవిష్కరించారు. ప్రజా కళాకారుడు బొడ్డు కుమారస్వామి, మానవ హక్కుల వేదిక నాయకులు బండి కోటేశ్వర్‌రావు, కేడల ప్రసాద్, గడ్డం శరత్, గడ్డం సుధాకర్, అక్బర్, ఆనందం, మైదం మల్లయ్య, రమేశ్, గద్దెల కృష్ణ పాల్గొన్నారు.

తల్లి పాలతోనే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం

వర్ధన్నపేట/గిర్మాజీపేట/నర్సంపేట/ఖానాపురం/చెన్నారావుపేట, ఆగస్టు 2: తల్లిపాలతోనే బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వర్ధన్నపేట సీడీపీవో డేబోరా అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం వర్ధన్నపేటలో అవగాహన కల్పించారు. వరంగల్ పెరుకవాడలోని వీరభద్రయ్య మెటర్నరీ దవాఖానలోని సిబ్బందికి తల్లిపాల ప్రాముఖ్యతపై శివనగర్ సెక్టార్ సూపర్‌వైజర్ ఆశాదేవి వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ నాగజ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు భవాని, భాగ్యలక్ష్మి, సుజాత పాల్గొన్నారు. నర్సంపేట జిల్లా ఆస్పత్రిలో గర్భిణులు, బాలింతలకు ఏసీడీపీఓలు శ్రీదేవి, హేమలత, గైనకాలజిస్ట్‌లు శశి జోత్స్న, వనిత, లక్ష్మి అవగాహన కల్పించారు. ముర్రుపాలు పిల్లల మెదడు అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాధ, అసిస్టెంట్ ప్రొఫెసర్ నిర్మల, హెల్త్‌ఎడ్యుకేటర్ మార్త, అంగన్‌వాడీ టీచర్ నల్లా భారతి, గౌసియా, వాణి పాల్గొన్నారు. ఖానాపురం మండలం బుధరావుపేట క్లస్టర్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి హాజరై తల్లిపాల ప్రాధాన్యాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుజాత, నిర్మల, రాణి, శాంత పాల్గొన్నారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లిలోని అంగన్‌వాడీ సెంటర్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్‌వాడీ టీచర్లు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

సమావేశంలో మాట్లాడుతున్న సంజీవ్‌నాయక్

ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

నర్సంపేట, ఆగస్టు 2: గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్, రాష్ట్ర కన్వీనర్ మాలోత్ సైదా నాయక్ డిమాండ్ చేశారు. నర్సంపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా సదస్సులో ఆయన మాట్లాడుతూ 2023, 2024 సంవత్సరాలకు సంబంధించిన సేవాలాల్ జయంతి నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. తీజ్‌ను జాతీయ పండుగగా గుర్తించి సెలవు ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సేవాలాల్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు ప్రకటించాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా మాలోత్ సంతోష్‌నాయక్‌ను నియమించారు. సమావేశంలో వెంకన్ననాయక్, మోతీలాల్‌నాయక్, బానోత్ రమేశ్‌నాయక్, నందులాల్‌నాయక్ పాల్గొన్నారు.

రాయపర్తిలో ఆందోళన చేస్తున్న మాల మహానాడు నేతలు

'ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం'

రాయపర్తి, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని మాల మహానాడు ఉద్యోగుల సంఘాల జిల్లా అధ్యక్షుడు కే వీరస్వామి, మండల అధ్యక్షుడు ఉబ్బని సింహాద్రి అన్నారు. మండలకేంద్రంలోని మాల కమ్యూనిటీ హాల్ ఆవరణలో సుప్రీం కోర్టు తీర్పు, కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆందోళన చేశారు. మాల మహానాడు సంఘం నేతలు ఉబ్బని మధు, నవీన్‌కుమార్, అశోక్‌కుమార్, వెంకటేశం, బల్లెం మల్లేశ్, రాజు, మారయ్య, ఉప్పలయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

రోడ్డును పునరుద్ధరించాలని కోరుతున్న కాలనీవాసులు

రోడ్డును పునరుద్ధరించాలి

నెక్కొండ, ఆగస్టు 2: నెక్కొండలోని బీసీకాలనీ, టీచర్స్ కాలనీకి వెళ్లే రోడ్